డిగ్రీలో బకెట్ సిస్టం రద్దు

- మళ్లీ దోస్త్ విధానం తీసుకురానున్న ఉన్నత విద్యా మండలి
- నిరంతర పరీక్షల మూల్యాంకనం, జూన్‌లో ఫస్టియర్ క్లాసులు
- రాష్ట్ర ఉన్నత విద్యామండలి సమావేశంలో పలు నిర్ణయాలు

హైదరాబాద్, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): డిగ్రీ కోర్సుల నిర్వహణలో భాగంగా తెలంగాణ ఉన్నత విద్యామండలి కీలక నిర్ణయం తీసుకుంది. నచ్చిన కోర్సులను ఎంపిక చేసుకునే బకెట్ ఆఫ్ కోర్సెస్ (బీవోసీ) సిస్టమ్‌కు ముగింపు పలికింది. మళ్లీ పాత విధానానికే జైకొట్టింది. శుక్రవారం మాసాబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అధ్యక్షతన వర్సిటీ వీసీల సమావేశాన్ని నిర్వహించారు. దోస్త్‌ను కొనసాగించాలని నిర్ణయించగా, బకెట్ సిస్టంను రద్దుచేయాలని పలువురు వీసీలు అభిప్రాయపడ్డారు. దీంతో ఈ విద్యాసంవత్సరం నుంచి బకెట్ సిస్టంను రద్దుచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

పెరిగిన కోర్సుల గందరగోళం

డిగ్రీ కోర్సుల్లో 2021 నుంచి బకెట్ ఆఫ్ కోర్సెస్(బీవోసీ)ని అమలుచేస్తున్నారు. మొత్తం డిగ్రీ కోర్సులను ఏ, బీ, సీ, డీ బకెట్లుగా విభజించారు. ఈ విధానంలో బీఎస్సీ గణితం తీసుకున్న విద్యార్థి సైకాలజీ వంటి కోర్సులను తీసుకునే అవకాశముంది. ఈ విధానంతో గతంలో పదుల సంఖ్యలో ఉన్న డిగ్రీ కోర్సులు 505 అయ్యాయి. సబ్జెక్టు కాంబినేషన్లు పూర్తిగా మారిపోయాయి.

50 మార్కులకు డిగ్రీ ఎండ్ సెమిస్టర్ పరీక్షలు

డిగ్రీలో ఇక నుంచి నిరంతర మూల్యాంకనం (కంటిన్యూయస్ అసెస్‌మెంట్ ప్యాట్రన్) అమలుచేయాలని నిర్ణయించారు. డిగ్రీ ఎండ్ సెమిస్టర్ పరీక్షలను 50 మార్కులకు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. బకెట్ సిస్టంను రద్దుచేసినా ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల కోసం రెండేండ్ల పాటు ఈ విధానం అమల్లో ఉంటుంది. 2025 26 విద్యాసంవత్సరం నుంచి కొత్తగా ప్రవేశాలు పొందేవారికి మాత్రం బకెట్ సిస్టం ఉండదు. ఇంటర్ ఫలితాలు రాగానే దోస్త్ నోటిఫికేషన్‌ను విడుదలచేస్తారు.

వేసవి తాపం.. చేపలకు శాపం

- మృత్యువాత పడుతున్న మత్స్యసంపద
- పెరగని చేపల సైజు, తగ్గిన ఉత్పత్తి
- ఆందోళనకు గురౌతున్న మత్స్యకారులు
- ప్రభుత్వమే ఆదుకోవాలని విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): ఈసారి వేసవి తీవ్రత అధికంగా ఉండటం, గతంలో ఎన్నడూ లేనివిధంగా ఫిబ్రవరి నుంచే ఎండలు ముదరడంతో ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లో నీళ్లు ఇంకిపోతున్నాయి. ఇది మత్స్య సంపదపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. ముఖ్యంగా చేపల ఎదుగుదల తగ్గడం, వాటికి మార్కెట్లో సరైన రేటు లభించకపోవడంతో మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారు. రాష్ట్రంలో ప్రధానంగా ఉమ్మడి కరీంనగర్, నల్లగొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లాలో చేపల ఉత్పత్తి అధికంగా జరుగుతుంది. కానీ, ఈసారి ఆ జిల్లాల్లోని ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లో నీరు వేగంగా ఇంకిపోతుండటంతో చేపలు చనిపోతున్నాయి. మిగిలిన చేపలు సైతం సరిగ్గా ఎదగలేదు. అవి కూడా చనిపోతాయన్న భయంతో మత్స్యకారులు వాటినే పట్టి, మార్కెట్‌కు తరలిస్తున్నారు. కనీసం కిలో బరువు కూడా లేని ఆ చేపలను కొనుగోలు చేసేందుకు వినియోగదారులు ఆసక్తి చూపకపోవడంతో రూ.50 ధర కూడా పలకడం లేదు. దీంతో పొద్దంతా చేపలు పడితే కనీసం గిట్టుబాటు ధర కూడా లభించడం లేదని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన ఎండల వల్ల మత్స్య పరిశ్రమకు కోలుకోలేని దెబ్బ తగిలిందని పేర్కొంటూ.. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్నారు.

ప్రభుత్వమే ఆదుకోవాలి

సూర్యపేట జిల్లా నాగారం మండలంలోని 450 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈటూరు పెద్దచెరువులో ఈ ఏడాది రూ.15 లక్షల విలువైన 10 లక్షల చేపపిల్లను వదిలాం. ఆగస్టులో భారీ వర్షాలు కురవడంతో ఆ చెరువులోని కొన్ని చేపలు బయటికి వెళ్లిపోయాయి. మిగిలిన చేపలు సరిగా పెరగలేదు. ఏప్రిల్, మే నెలల్లో చెరువుల నిండా నీరు ఉంటే చేప పంట చేతికి వస్తుంది. ఒక్కో చేప కనీసం 2 కేజీలు ఉంటే గిట్టుబాటు అవుతుంది. కానీ, ఇప్పటివరకు అరకేజీ సైజు కూడా రాలేదు. దీంతో కనీసం పెట్టుబడి సొమ్ము కూడా దక్కే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే మూసీ నీటితో చెరువును నింపి మత్స్యకారులను ఆదుకోవాలి.

- పెద్దపల్లి యాదగిరి, ఈటూరు మత్స్యకార పారిశ్రామిక సహకార సంఘం, సూర్యాపేట జిల్లా)

హైడ్రాతో కూల్చేస్తామని లక్ష లంచం

- పది లక్షలు డిమాండ్.. ఏడు లక్షలకు బేరం
- ఏసీబీ వలలో గుమ్మడిదల ఇరిగేషన్ ఏఈ

ఏఈ రవికిశోర్

పటాన్‌చెరు, ఏప్రిల్ 4: సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల నీటి పారుదలశాఖ ఏఈ రవికిశోర్ శుక్రవారం రూ. లక్ష లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడినట్టు ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గుమ్మడిదల మండల కేంద్రానికి సమీపంలోని ఓ వ్యక్తి తన 4,400 గజాల స్థలంలో కాంపౌండ్‌వాల్ కట్టి, అక్కడున్న నాలాను సిమెంట్‌తో అధునీకరించాడు. విషయం తెలుసుకున్న గుమ్మడిదల ఇరిగేషన్ ఏఈ రవికిశోర్ సదరు భూమి వద్దకు వచ్చి ఇరిగేషన్ శాఖ నుంచి నాలాకు ఎన్‌వోసీ తీసుకోవాలని, లేదంటే కట్టడాలను హైడ్రాతో కూల్చివేయాల్సి ఉంటుందని యజమానికి హెచ్చరించారు. స్థల యజమాని ఆందోళన చెందగా రూ. 10 లక్షలు ఇస్తే ఎన్‌వోసీ ఇప్పిస్తానని చెప్పి 7లక్షలకు బేరం కుదుర్చుకున్నాడు. లంచంలో తొలివిడత రూ.లక్షను పటాన్‌చెరులోని ఇరిగేషన్‌శాఖ కార్యాలయం వద్దకు తీసుకుని రావాలని సూచించాడు. బాధితుడికి డబ్బులు తీసుకుని రాగా తన కారులో పెట్టాలని ఫోన్‌లో సూచించాడు. అనంతరం రవికిశోర్ కారువద్దకు వెళ్లి డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుడిని నాంపల్లి కోర్టులో హాజరుపరుస్తామని డీఎస్పీ చెప్పారు.

లంచం అడిగితే కాల్ చేయండి: ఏసీబీ డీఎస్పీ

ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచంగా అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కి ఫిర్యాదు చేయాలని ఏసీబీ డీఎస్పీ కోరారు. ఏసీబీ తెలంగాణ సోషల్ మీడియా వాట్సప్ నంబర్ 94404 46106 కి కూడా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

ఎప్‌సెట్‌కు 2.91లక్షల దరఖాస్తులు

- ముగిసిన దరఖాస్తుల సమర్పణ గడువు

హైదరాబాద్, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): ఎప్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ గడువు శుక్రవారంతో ముగిసింది. 2.91లక్షలకు పైగా దరఖాస్తులొచ్చాయి. రూ.250 ఆలస్య రుసుముతో ఈ నెల 9 వరకు, 500తో ఈ నెల 14 వరకు, 2,500 ఆలస్య రుసుముతో ఈ నెల 18 వరకు, 5 వేల ఆలస్య రుసుముతో ఈ నెల 24 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశమున్నది. ఈ నెల 19 నుంచి హాల్‌టికెట్లు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉండొచ్చు.

త్వరలో ఉద్యోగులు పెండింగ్ బిల్లులు విడుదల: భట్టి

హైదరాబాద్, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): ఉద్యోగుల పెండింగ్ బిల్లులను త్వరలోనే విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హామీనిచ్చినట్లు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ వీ లచ్చిరెడ్డి తెలిపారు. జేఏసీ నేతలు శుక్రవారం ప్రజాభవన్‌లో భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు.

శ్రీవారి దర్శన సిఫారసు లేఖలకు పోర్టల్

- సర్క్యులర్ జారీ చేసిన ఏపీ ప్రభుత్వం

హైదరాబాద్, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): తిరుమలలో శ్రీవారి దర్శనాల కోసం తెలంగాణ ప్రజాప్రతినిధులు ఇచ్చే సిఫారసు లేఖలకు సంబంధించి ప్రత్యేక పోర్టల్ అందుబాటులోకి తీసుకొచ్చినట్టు ఏపీ ప్రభుత్వం వెల్లడించింది. ప్రజాప్రతినిధులు ఇచ్చే లేఖలన్నీ ఈ పోర్టల్ ద్వారానే ఇవ్వాలని సర్క్యులర్‌ను జారీ చేసింది. ఈ పోర్టల్‌లో లేని లేఖలను అంగీకరించబోరని తెలిపింది. భక్తులు ఒరిజినల్ సిఫారసు లేఖలను టీటీడీ అధికారులకు అందజేయాలని తెలిపింది.

స్వయం ఉపాధికి రూ.9,000 కోట్లు: భట్టి

హైదరాబాద్, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): నిరుద్యోగ యువత కోసం రూ.9,000 కోట్లతో స్వయం ఉపాధి పథకాలు అందించడానికి రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించినట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని సైబర్ గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామం యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ భూ నిర్వాసితుల కోటాలో ఉద్యోగాలు పొందిన జూనియర్ అసిస్టెంట్, జూనియర్ ప్లాంట్ అటెండెన్స్, ఆఫీస్ సబ్ ఆర్డినేట్, హౌస్ కీపర్స్‌తో పాటు టీజీపీఎస్సీ ద్వారా ఆర్థికశాఖలో నూతనంగా నియామకమైన డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్స్‌కు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. అభివృద్ధిలో ప్రపంచంతో పోటీపడాలని ప్రణాళికలు తయారు చేసుకొని ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని తెలిపారు.

నేడు సీఎం ఆధ్వర్యంలో కీలక సమావేశం

- లోకాయుక్త, హెచ్ఆర్‌సీ చైర్మన్, ఆర్టీఐ కమిషనర్ల భర్తీ కోసం భేటీ

హైదరాబాద్, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఖాళీగా ఉన్న లోకాయుక్త, ఉప లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ చైర్మన్, సమాచార హక్కు చట్టం కమిషనర్ల నియామకంపై ఎట్టకేలకు ముందడుగు పడింది. 15 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆయా పోస్టులను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తున్నది. దీనిపై సుప్రీం కోర్టు జోక్యం చేసుకొని ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వానికి సూచించింది. ఆయా పోస్టుల భర్తీ కోసం ముఖ్యమంత్రి నేతృత్వంలో శనివారం సచివాలయంలోని సీఎం కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటుచేశారు. కమిటీలో స్పీకర్ ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభలో ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్, శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి ఉన్నారు. ఆయా పోస్టుల కోసం ఇప్పటికే వందలాది మంది దరఖాస్తు చేసుకున్నారు.

'నారాయణ'కు అవార్డుల పంట

అమెరికా ఎన్ఎస్ఎస్ కాంపిటీషన్స్‌లో 99 అవార్డులతో గ్లోబల్ లీడర్‌గా అవతరణ

హైదరాబాద్, ఏప్రిల్ 4(నమస్తే తెలంగాణ) : 2024-25 విద్యా సంవత్సరంలో నేషనల్ స్పేస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ కాంపిటీషన్స్‌లో నారాయణ విద్యార్థులు సత్తా చాటినట్టు ఆ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్స్ సింధూరనారాయణ, శరణినారాయణ వెల్లడించారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. వరల్డ్‌గ్రాండ్ ప్రైజ్‌తోపాటు వరల్డ్ నంబర్-1 స్థానంలో 12 సెలెక్షన్స్, వరల్డ్ నంబర్-2 స్థానంలో 17, వరల్డ్ నంబర్-3 స్థానంలో 14 సెలెక్షన్స్‌తోపాటు 55 హానరబుల్ ప్రైజ్‌లను కైవసం చేసుకున్నట్టు వివరించారు. మొత్తం విజేతల్లో నారాయణ విద్యార్థుల సక్సెస్ శాతం అంతర్జాతీయ స్థాయిలో 34.1 శాతం, జాతీయ స్థాయిలో 58.5 శాతం ఉన్నట్టు చెప్పారు. నేషనల్ స్పేస్ సొసైటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కాంటెస్ట్‌లో ప్రపంచవ్యాప్తంగా వందలాది విద్యాసంస్థలు వేలాది ప్రాజెక్టులతో పాల్గొననున్నట్టు తెలిపారు. పోటీ పరీక్షల కోసం ప్రత్యేక ప్రోగ్రామ్స్‌ను అమలుపరుస్తున్న ఏకైక విద్యాసంస్థ నారాయణ మాత్రమే అని పేర్కొన్నారు. ఇందుకోసం సీవోస్పార్క్, ఒలింపియాడ్, ఈ-టెక్నో, మెడిస్పార్క్ ప్రోగ్రామ్స్ అందిస్తున్నట్టు వివరించారు. ఈ సందర్భంగా అవార్డులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్స్‌తోపాటు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పునీత్ అభినందించారు.

జీవో-129ని రద్దు చేయాలి

- మాజీ వీఆర్వోలను రెవెన్యూశాఖలోకి తీసుకోవాలి
- వీఆర్వోల జాయింట్ యాక్షన్ కమిటీ

హైదరాబాద్, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో-129ను వెంటనే రద్దు చేసి ఎలాంటి షరతుల్లేకుండా మాజీ వీఆర్వోలను యథావిధిగా రెవెన్యూశాఖలోకి తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని వీఆర్వోల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గోల్కొండ సతీశ్, ప్రధాన కార్యదర్శి హరలే సుధాకర్ హెచ్చరించారు. శుక్రవారం వీఆర్వోల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నాంపల్లిలోని టీఎన్జీవోస్ భవన్‌లో రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. సమావేశానికి రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మారం జగదీశ్, సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాస్, ట్రెసా అధ్యక్షుడు వంగ రవీందర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ గౌతం కుమార్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ హుస్సేనీ ముజీబ్ హాజరై వీఆర్వోల జాయింట్ యాక్షన్ కమిటీకి మద్దతు ప్రకటించారు. ఈ నెల 16లోగా జీవోను రద్దు చేయాలని, లేనిచో రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ తరఫున ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. గోల్కొండ సతీశ్ మాట్లాడుతూ.. ఎలాంటి పరీక్షలు లేకుండా, విద్యార్హత నిబంధన పెట్టకుండా మాజీ వీఆర్వోలను రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జన్మదిన సందర్భంగా ఆర్య-2 రీ-రిలీజ్

సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

దేవి ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్, విశ్వనాథ్ 70 ఎ/సి - కూకట్‌పల్లి, భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి, కోణార్క్ 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్, అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి, మల్లికార్జున ఎ/సి - కూకట్‌పల్లి, జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం, ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్, ఎంక్యూబ్ - అత్తాపూర్, ఏపీ స్క్వేర్ - ఉప్పల్, రాఖిక ఎ/సి - వరంగల్, జెమిని ఎ/సి - వరంగల్, శ్రీనివాస ఎ/సి - ఖమ్మం, రీతా ఎ/సి - నిజామాబాద్, శ్రీదేవి ఎ/సి - హన్మకొండ, దేవి ఎ/సి - నిజామాబాద్, సుదర్శన్ 35 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్, సంగీత ఎ/సి - ఆర్.సి.పురం, పద్మావతి ఎ/సి - ఖైరతాబాద్, గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ, శ్రీరాములు ఎ/సి - మూసాపేట్, యాదగిరి ఎ/సి - సంతోష్‌నగర్, ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్, శివశక్తి ఎ/సి - కాప్రా, ఎం.జె.ఆర్ - నారపల్లి, జిపిఆర్ - కూకట్‌పల్లి, అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల, శివ ఎ/సి - కరీంనగర్, ఎబిఆర్ ఎ/సి - కరీంనగర్, ముక్తాశ్రీనివాస - కరీంనగర్, ప్యారడైజ్ ఎ/సి - కరీంనగర్, శ్రీనివాస - మహబూబ్‌నగర్, తిరుమల ఎ/సి - నల్గొండ, పండు 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్, శ్రీలక్ష్మి ఎ/సి - కర్నూల్‌ఘాట్, విమల్ 70 ఎ/సి - బాలానగర్, ఏషియన్ స్వప్న - కాటేదాన్, రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్, శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఉప్పల్, శ్రీసాయిరాం ఎ/సి - మల్కాజ్‌గిరి, స్థాయిరంగ ఎ/సి - మియాపూర్, ఏషియన్‌రాఖిక - కాప్రా, పినీస్టానెట్ ఎ/సి - కొంపల్లి, విజయలక్ష్మి - కొత్తపేట్, శ్రీనివాస ఎ/సి - మిర్యాలగూడ, విట్రోస్ ఎ/సి - మిర్యాలగూడ, దేవి 70 ఎ/సి - జనగాం, తిరుమల ఎ/సి - సూర్యాపేట్, పరమేశ్వరి ఎ/సి - షాద్‌నగర్, తిరుమల ఎ/సి - నిర్మల్, ప్రియా డీలక్స్ - కామారెడ్డి, సితార ఎ/సి - సంగారెడ్డి, అశోక్ ఎ/సి - హన్మకొండ, ముకుంద్ - మహబూబాబాద్, మహేశ్వరి ఎ/సి - కొత్తగూడెం, విజయ భాస్కర్ - భద్రాచలం, హైటెక్ 70 ఎ/సి - మాదాపూర్, తారకరామ ఎ/సి - కాచిగూడ, వెంకటరమణ - కాచిగూడ, రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్, విజేత 70 ఎ/సి - బోరబండ, ఇంద్రనాగేంద్ర 70 ఎ/సి - కర్నూల్‌ఘాట్, వైజయంతి 70 ఎ/సి - నాచారం, పంపూర్ణ 70 ఎ/సి - వనస్థలిపురం, ఎంఎంబి ఎ/సి - గచ్చిబౌలి, ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్, శివగంగ - దిల్‌సుఖ్‌నగర్, న్యూఅశోక - గోదావరిఖని, సాయిబాలాజీ - సత్తుపల్లి, వెంకటేశ్వర ఎ/సి - వనపర్తి, ప్రతిమా - కరీంనగర్, జెమిని - మంచిర్యాల, లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్, అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్, సాయిపూజ 70 ఎ/సి - సూరారం, లక్ష్మికళ ఎ/సి - మూసాపేట్, రంగ 70 ఎ/సి - జీడిమెట్ల, శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ, జగదాంబ 70 ఎ/సి - ఘట్‌కేసర్, ముకుంద్ 70 ఎ/సి - మేడ్చల్, షా కాంప్లెక్స్ - చింతల్, పినీమార్ట్ - ఆర్.సి.పురం, జెపి ఎ/సి - చందానగర్, సినిమాస్ ఎ/సి - గద్వాల్, శాంతమహల్ - తాండూర్, విష్ణురాం 70 ఎ/సి - కోదాడ, నటరాజ్ 70 ఎ/సి - సిరిసిల్ల, వెంకటేశ్వర - సిద్దిపేట్

ఏప్రిల్ 10న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి, భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి, ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్, ఆర్.కె - బంజారాహిల్స్, పంపుల్లమాల్ - పంజాగుట్ట, ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్, నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి, గరలేరియా - పంజాగుట్ట, పివిఆర్ - ఎర్రమంజిల్, పివిఆర్ - మూసారంబాగ్, ప్రెస్టేజ్ ఫ్రైమ్ - గచ్చిబౌలి, ఐకాన్ - హైటెక్ సిటీ, ATRIUM మాల్ -గచ్చిబౌలి, PRISM మాల్ - గచ్చిబౌలి, లులు మాల్ - కూకట్‌పల్లి, CCPL - మల్కాజ్‌గిరి, డి.ఎల్.ఎస్ - ఉప్పల్, రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్, లక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్నూల్‌ఘాట్, మంత్రామాల్ - అత్తాపూర్, సుధ - శాలిబండ, టివిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి, ఐనాక్స్ - బంజారాహిల్స్, జి.ఎస్.ఎమ్ - మలేనాగూడ, ఎం.పి.మాల్ - కాచిగూడ, సత్యవెక్షిస్ మాల్ - కవాడిగూడ, అశోక ఎ/సి - వై.జంక్షన్, మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్, మీరజ్ సినిమాస్ - ఐడిఎల్, మీరజ్ సినిమాస్ - చందానగర్, రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి, లక్ష్మినరసింహ - మియాపూర్, ఎఎంఆర్ - మౌలాలి, ఎంక్యూబ్ - అత్తాపూర్, లక్ష్మికళ ఎ/సి - మూసాపేట్, ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి, ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్, ఏపీ స్క్వేర్ - ఉప్పల్, ఎం.జె.ఆర్ - నారపల్లి, జిపిఆర్ - కూకట్‌పల్లి, అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల, ఏషియన్‌రాఖిక - కాప్రా, పినీస్టానెట్ ఎ/సి - కొంపల్లి, విజయలక్ష్మి - ఎల్‌బినగర్, షా కాంప్లెక్స్ - చింతల్, ప్లైమాల్ - సనత్‌నగర్, ప్లాటినమ్ - గచ్చిబౌలి, పినీమార్ట్ - ఆర్.సి.పురం, జెపి ఎ/సి - చందానగర్, మరియు మీ అభిమాన థియేటర్లలో

మహాలక్ష్మి - కొత్తపేట్ 2.30,6.15,9.45, శ్రీకృష్ణ 70 ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00, కుమార్ 70 ఎ/సి - కాచిగూడ 11.30,2.30,6.30,9.30, ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00, అంజలి - సికింద్రాబాద్ 2.00,6.00,9.00, తార్కూలి 70 ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00, లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00, సాయిరాం ఎ/సి - పోచంపల్లి 11.00,2.00,6.00,9.00, ఇంద్రనాగేంద్ర - కర్నూల్‌ఘాట్ 11.15,6.15, ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.40AM, ఆర్.కె - బంజారాహిల్స్ 11.00AM, పంపుల్లమాల్ - పంజాగుట్ట 5.00PM, ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 2.15PM, నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 5.20PM, గరలేరియా - పంజాగుట్ట 2.15PM, పివిఆర్ - ఎర్రమంజిల్ 5.10PM, పివిఆర్ - మూసారంబాగ్ 2.25PM, CCPL - మల్కాజ్‌గిరి 1.25PM, డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 8.05PM, మంత్రామాల్ - అత్తాపూర్ 12.00PM, టివిఎన్ఆర్ - కొంపల్లి 7.00PM, జి.ఎస్.ఎమ్ - మలేనాగూడ 11.40AM, సత్యవెక్షిస్ మాల్ - కవాడిగూడ 4.50PM, మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.30AM, మీరజ్ సినిమాస్ - ఐడిఎల్ 1.30PM, మీరజ్ సినిమాస్ - చందానగర్ 4.10PM, ఎంక్యూబ్ - అత్తాపూర్ 7.20PM, లక్ష్మికళ - మూసాపేట్ 2.40PM, పినీ స్క్వేర్ - ఉప్పల్ 1.25PM, ఎం.జె.ఆర్ - నారపల్లి 10.35PM, జిపిఆర్ - కూకట్‌పల్లి 10.00,4.00PM, ఏషియన్‌రాఖిక - కాప్రా 10.40AM, పినీస్టానెట్ ఎ/సి - కొంపల్లి 1.30PM, ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 4.15PM, టివోలి - సికింద్రాబాద్ 10.50,5.00PM, ప్లైమాల్ - సనత్‌నగర్ 7.30PM, పినీమార్ట్ - ఆర్.సి.పురం 14.25PM, జెపి ఎ/సి - చందానగర్ 1.20PM

జెమిని ఎ/సి - వరంగల్, సాయిరాం ఎ/సి - ఖమ్మం, ఎబిడి ఎ/సి - మహబూబ్‌నగర్, ప్రియా కాంప్లెక్స్ - కామారెడ్డి, సుమత ఎ/సి - కరీంనగర్, శ్రీనివాస ఎ/సి - కరీంనగర్, రీతా ఎ/సి - నిజామాబాద్, మహేశ్వరి ఎ/సి - కొత్తగూడెం, మయూరి ఎ/సి - మంచిర్యాల, శ్రీనివాస ఎ/సి - మిర్యాలగూడ, మూర్తిశకామంతి - నెక్కొండ, విజయభాస్కర్ - భద్రాచలం, ఆనంద్ ఎ/సి - భూపాలపల్లి, వెంకటేశ్వర ఎ/సి - వనపర్తి, బాలాజీ ఎ/సి - ములుగు, పినీమ్యాక్స్ ఎ/సి - వికారాబాద్, జ్యోతి ఎ/సి - సదాశివపేట్, రామకృష్ణ ఎ/సి - నకిరేకల్, కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల, కాకతీయ ఎ/సి - పరకాల, హరిహర ఎ/సి - జమ్మికుంట, ముకుంద్ - మహబూబాబాద్, తిరుమల ఎ/సి - నల్గొండ, వెంకటేశ్వర ఎ/సి - సిద్దిపేట్, శాంతి 70 ఎ/సి - మధిర, వెంకటేశ్వర ఎ/సి - గద్వాల్, వెంకటేశ్వర ఎ/సి - వరిగొండ, రాంప్రకాష్ ఎ/సి - నాగిరెడ్డిపేట్, లక్ష్మిథియేటర్ ఎ/సి - మాలే, వెంకటేశ్వర ఎ/సి - బాన్సువాడ, సాయిదత్త ఎ/సి - మెదక్, నటరాజ్ ఎ/సి - సంగారెడ్డి



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.30,2.45,6.00,9.15 ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00, ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00, ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.30,1.50,4.10,5.15,6.30,8.50,11.00PM, ఆర్.కె - బంజారాహిల్స్ 11.30,2.15,5.00,7.45,10.30, పంపుల్లమాల్ - పంజాగుట్ట 11